55 ఏండ్లలో కనీసం

తాగునీళ్లివ్వలే..

- ప్రతిపక్షాలు కులం, మతంపేరిట ఓట్లు అడుగుతున్నరు
- రెండున్నరేండ్లు ఎమ్మెల్యేగా ఉండి పదేండ్లు కనిపించలే..
- అభివృద్ధే బీఆర్ఎస్ అభిమతం: ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగాన్ని వింటున్న గ్రామస్తులు

హన్వాడ, నవంబర్ 23 : 55ఏండ్ల పాలనలో కనీసం తాగునీళ్లివ్వని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్ల కోసం గ్రామాల్లోకి వస్తున్నారని.. వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం కొనగట్టుపల్లి, యారోనిపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం చేపట్టగా ప్రజలు పూలు

కారు గుర్తుకు ఓటు వేయాలని రాములవ్వను అభ్యర్థిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్: మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తిలకం దిద్దుతున్న మహిళ

చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 11సార్లు అధికారంలో ఉండి తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ప్రతి గ్రామానికి బీటీరోడ్లు, ఇంటి చెంతకే నీళ్లు తెచ్చిందన్నారు. కాంగ్రెసోళ్లు రూ.200 పింఛన్ ఇస్తే తమ హయాంలో విడుతల వారీగా రూ.2,016కు పెంచామన్నారు. వచ్చే జనవరి నుంచి వృద్ధులకు రూ.5,016, దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తామని చెప్పారు. అభివృద్ధిని ఆశీర్వదించి మరోసారి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి కులం పేరుతో ఓట్లు అడుగుతున్నడు, బీజేపీ ఆయనేమో మతం పేరిట పల్లెల్లోకి వస్తున్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాళ్లు ఓడిపోతే మరో ఐదేండ్లు కనుమరుగవుతారని ఎద్దేవా చేశారు. ''మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే దళితుల భూములను లాక్కుంటారని ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు.. పట్టి పరిశీలిస్తే దళితుల భూములు తీసుకునేదిలేదు.. దానికి నేనే బాధ్యత'' అని మంత్రి హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, సర్పంచులు మాసన, సుధ, ఎంపీటీసీ చెన్నయ్య, కరుణాకర్‌గౌడ్, రాజయాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలవి కుల రాజకీయాలు

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 23 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుల, మతరాజకీయాలు చేస్తాయని, బీఆర్ఎస్ అభివృద్ధే అభిమతంగా పనిచేస్తున్నదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సద్దలగుండులో శ్రీనివాస్‌గౌడ్ ప్రజలు ఘనస్వాగతం పలుకగా కార్నర్ మీటింగ్‌లో మంత్రి ప్రసంగించారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గతంలో బీజేపీ ఎమ్మెల్యేగా రెండున్నరేళ్లు పాలించి మత కలహాలకు కారణమయ్యారని విమర్శించారు. అలాంటి వ్యక్తిని పొరపాటున గెలిపిస్తే మళ్లీ అలా జరగదని గ్యారెంటీ లేదన్నారు. కండువా మారినంత మాత్రాన వారి బుద్ధి మారదని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు శాంతి భద్రతలు, మతసామరస్యం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలిపారు. తమ పదేళ్ల పాలనతో కాంగ్రెస్ పాలనను పోల్చి చూస్తే జరిగిన అభివృద్ధి అర్థమవుతుందన్నారు. సీఎంఆర్ఎఫ్‌తో పదేండ్లలో రూ.30కోట్లు సాయం అందించి ప్రజల ప్రాణాలు కాపాడామన్నారు. నిర్మాణంలో ఉన్న వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తాము చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలేశ్వరి, ముడా డైరెక్టర్ సాయిలు, నాయకులు వెంకట్రాములు, ఇస్మాయిల్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో మంత్రి కేటీఆర్ కాన్వాయ్



కేటీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న ప్రజలు

అభిమాన నేత కేటీఆర్ కోసం డీసీఎంలో తరలొస్తున్న యువత

కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డుకాలమే..

- ఇందిరమ్మ రాజ్యం వస్తే చీకటి బతుకులే..
- 'భూమాత'లో కాలం పెడితే బతుకులు ఆగమే..
- కాంగ్రెస్ కావాలా..? కరెంట్ కావాలా..? తేల్చుకోవాలి
- ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్

- రూ.200 పింఛన్ ఇవ్వనోళ్లు.. రూ.4 వేలు ఇస్తారంటే నమ్ముదామా..?

చిట్టెంను గెలిపించండి: సుచరిత

రోడ్ షోకు హాజరైన కార్యకర్తలు, ప్రజల ఉత్సాహం చూస్తుంటే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి భారీ మెజార్టీ ఖాయమైందని ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరిత అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి చిట్టెంను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పక్కనే ఉన్న కర్ణాటక ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇక్కడ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తుందన్నారు. వారికి ఓటేస్తే నష్టపోతామన్నారు. రోడ్ షో సక్సెస్‌కు సహకరించిన కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

శక్తివంచన లేకుండా కృషి చేశా..

ఊట్కూర్, (మక్తల్) నవంబర్ 23 : మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మక్తల్‌తోపాటు ఆత్మకూర్, అమరచింత పట్టణాలను మున్సిపాలిటీలుగా చేసుకున్నామన్నారు. మరోమారు తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.



మక్తల్‌కు కేటీఆర్ వరాల జల్లు..

మక్తల్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తామని, ఆత్మకూర్‌లో వంద పడకల దవాఖాన, నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీల్లో స్టేడియంల నిర్మాణం, చంద్రగడ్ కోటకు పర్యాటక శోభ, భూత్‌పూర్ రిజర్వాయర్ కాల్వల నిర్మాణం, మక్తల్ నుంచి నారాయణపేటకు ఫోర్‌లైన్ నిర్మిస్తామన్నారు. మక్తల్ ఉర్దూ మీడియం పాఠశాలకు నూతన బిల్డింగ్, ఊట్కూర్‌లో అధునాతన బస్టాండ్, ఎస్సీ, బీసీ, మైనార్టీ, తండాల పంచాయతీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలకు ప్రజలు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

మక్తల్ రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్

గులాబీమయమైన మక్తల్ అంబేద్కర్ చౌక్

55 ఏండ్లలో కనీసం

తాగునీళ్లివ్వలే..

- ప్రతిపక్షాలు కులం, మతంపేరిట ఓట్లు అడుగుతున్నరు
- రెండున్నరేండ్లు ఎమ్మెల్యేగా ఉండి పదేండ్లు కనిపించలే..
- అభివృద్ధే బీఆర్ఎస్ అభిమతం: ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగాన్ని వింటున్న గ్రామస్తులు

హన్వాడ, నవంబర్ 23 : 55ఏండ్ల పాలనలో కనీసం తాగునీళ్లివ్వని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్ల కోసం గ్రామాల్లోకి వస్తున్నారని.. వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం కొనగట్టుపల్లి, యారోనిపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం చేపట్టగా ప్రజలు పూలు

కారు గుర్తుకు ఓటు వేయాలని రాములవ్వను అభ్యర్థిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్: మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తిలకం దిద్దుతున్న మహిళ

చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 11సార్లు అధికారంలో ఉండి తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ప్రతి గ్రామానికి బీటీరోడ్లు, ఇంటి చెంతకే నీళ్లు తెచ్చిందన్నారు. కాంగ్రెసోళ్లు రూ.200 పింఛన్ ఇస్తే తమ హయాంలో విడుతల వారీగా రూ.2,016కు పెంచామన్నారు. వచ్చే జనవరి నుంచి వృద్ధులకు రూ.5,016, దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తామని చెప్పారు. అభివృద్ధిని ఆశీర్వదించి మరోసారి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి కులం పేరుతో ఓట్లు అడుగుతున్నడు, బీజేపీ ఆయనేమో మతం పేరిట పల్లెల్లోకి వస్తున్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాళ్లు ఓడిపోతే మరో ఐదేండ్లు కనుమరుగవుతారని ఎద్దేవా చేశారు. ''మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే దళితుల భూములను లాక్కుంటారని ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు.. పట్టి పరిశీలిస్తే దళితుల భూములు తీసుకునేదిలేదు.. దానికి నేనే బాధ్యత'' అని మంత్రి హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, సర్పంచులు మాసన, సుధ, ఎంపీటీసీ చెన్నయ్య, కరుణాకర్‌గౌడ్, రాజయాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలవి కుల రాజకీయాలు

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 23 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుల, మతరాజకీయాలు చేస్తాయని, బీఆర్ఎస్ అభివృద్ధే అభిమతంగా పనిచేస్తున్నదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సద్దలగుండులో శ్రీనివాస్‌గౌడ్ ప్రజలు ఘనస్వాగతం పలుకగా కార్నర్ మీటింగ్‌లో మంత్రి ప్రసంగించారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గతంలో బీజేపీ ఎమ్మెల్యేగా రెండున్నరేళ్లు పాలించి మత కలహాలకు కారణమయ్యారని విమర్శించారు. అలాంటి వ్యక్తిని పొరపాటున గెలిపిస్తే మళ్లీ అలా జరగదని గ్యారెంటీ లేదన్నారు. కండువా మారినంత మాత్రాన వారి బుద్ధి మారదని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు శాంతి భద్రతలు, మతసామరస్యం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలిపారు. తమ పదేళ్ల పాలనతో కాంగ్రెస్ పాలనను పోల్చి చూస్తే జరిగిన అభివృద్ధి అర్థమవుతుందన్నారు. సీఎంఆర్ఎఫ్‌తో పదేండ్లలో రూ.30కోట్లు సాయం అందించి ప్రజల ప్రాణాలు కాపాడామన్నారు. నిర్మాణంలో ఉన్న వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తాము చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలేశ్వరి, ముడా డైరెక్టర్ సాయిలు, నాయకులు వెంకట్రాములు, ఇస్మాయిల్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో మంత్రి కేటీఆర్ కాన్వాయ్

కేటీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న ప్రజలు

అభిమాన నేత కేటీఆర్ కోసం డీసీఎంలో తరలొస్తున్న యువత

కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డుకాలమే..

- ఇందిరమ్మ రాజ్యం వస్తే చీకటి బతుకులే..
- 'భూమాత'లో కాలం పెడితే బతుకులు ఆగమే..
- కాంగ్రెస్ కావాలా..? కరెంట్ కావాలా..? తేల్చుకోవాలి
- ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్

- రూ.200 పింఛన్ ఇవ్వనోళ్లు.. రూ.4 వేలు ఇస్తారంటే నమ్ముదామా..?

చిట్టెంను గెలిపించండి: సుచరిత

రోడ్ షోకు హాజరైన కార్యకర్తలు, ప్రజల ఉత్సాహం చూస్తుంటే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి భారీ మెజార్టీ ఖాయమైందని ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరిత అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి చిట్టెంను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పక్కనే ఉన్న కర్ణాటక ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇక్కడ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తుందన్నారు. వారికి ఓటేస్తే నష్టపోతామన్నారు. రోడ్ షో సక్సెస్‌కు సహకరించిన కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

శక్తివంచన లేకుండా కృషి చేశా..

ఊట్కూర్, (మక్తల్) నవంబర్ 23 : మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మక్తల్‌తోపాటు ఆత్మకూర్, అమరచింత పట్టణాలను మున్సిపాలిటీలుగా చేసుకున్నామన్నారు. మరోమారు తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

మక్తల్‌కు కేటీఆర్ వరాల జల్లు..

మక్తల్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తామని, ఆత్మకూర్‌లో వంద పడకల దవాఖాన, నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీల్లో స్టేడియంల నిర్మాణం, చంద్రగడ్ కోటకు పర్యాటక శోభ, భూత్‌పూర్ రిజర్వాయర్ కాల్వల నిర్మాణం, మక్తల్ నుంచి నారాయణపేటకు ఫోర్‌లైన్ నిర్మిస్తామన్నారు. మక్తల్ ఉర్దూ మీడియం పాఠశాలకు నూతన బిల్డింగ్, ఊట్కూర్‌లో అధునాతన బస్టాండ్, ఎస్సీ, బీసీ, మైనార్టీ, తండాల పంచాయతీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలకు ప్రజలు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

మక్తల్ రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్

గులాబీమయమైన మక్తల్ అంబేద్కర్ చౌక్